క్లుప్తంగా

మోడల్ పేపర్ల పంపిణీ



విద్యార్థులకు మోడల్ పేపర్లు పంపిణీ చేస్తున్న అప్పలనాయుడు

చీపురుపల్లి: పదోతరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు యూటీఎఫ్ తయారు చేయించిన మోడల్ పేపర్లు ఎంతగానో దోహదపడతాయని యూటీఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షుడు మీసాల అప్ప లనాయుడు చెప్పారు. మండలంలోని పేరిపి గ్రామంలో పదోతరగతి విద్యార్థులకు మోడల్ పేపర్ బుక్ లెట్లను ఆదివారం ఉచితంగా పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతు న్న విద్యార్థుల కోసమే ఏటా యూటీఎఫ్ ఆధ్వర్యంలో మోడల్ పేపర్లు తయారు చేసి ఉచితంగా పంపిణీ చేస్తు న్నామని తెలిపారు. విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

పేదలను ఆదుకోవడమే ధ్యేయం



సిమెంట్ అందజేస్తున్న రమణ, తదితరులు

చీపురుపల్లి: పేదలను ఆదుకోవడమే ధ్యేయం గా తమ ట్రస్టు పని చేస్తోందని శ్రీ దుర్గా మల్లే శ్వర సేవా ట్రస్టు వ్యవస్థాపకుడు ముల్లు రమ ణ తెలిపారు.ఇళ్ల నిర్మాణం చేసుకుంటున్న పేదలకు ట్రస్టు తరఫున ఆదివారం సహాయం అందించారు. గరివి డి మండలంలోని కుమ రాం గ్రామానికి చెందిన గుసిడి పెంటయ్యకు 40 బస్తాల సిమెంట్, రఘుమండ సత్యవతికి 15 బస్తాల సిమెంట్‌ను ఆ గ్రామ సర్పంచ్ ముల్లు రమాదేవితో కలిసి పట్టణంలోని తన నివాసం వద్ద అందజేశారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ఇంటి నిర్మాణం , ఆలయాల నిర్మాణంతో పాటు ఆడ పిల్లల వివాహాలకు తమ ట్రస్టు సహాయ, సహ కారాలు అందజేస్తోందన్నారు. బెల్లాన రమ ణ, అంపోలు సత్యం, రౌతు నారాయణరావు, తదితరులు పాల్గొ న్నారు.

ముగిసిన ఆలయ ప్రతిష్ఠోత్సవాలు



ఆలయ ప్రాంగణంలో పూజలు చేస్తున్న వేద పండితులు

కొత్తవలస: మండలంలోని రామలింగాపురం గ్రామంలో మూడు రోజులుగా కొనసాగిన రామలింగేశ్వరస్వామి ఆలయ ప్రతిష్ఠోత్స వాలు ఆదివా రంతో ముగిశాయి. వేదపండితు లు అంపోలు ఉమామహేశ్వరశర్మ, కొల్లూరు శ్రీధర్ శర్మ ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ఠ, శిఖర ప్రతిష్ఠ, ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహిం చారు.అనంతరం శివ పార్వతుల కల్యాణం జరిపించారు. ఆలయం వద్ద మధ్యాహ్నం అన్న దానం చేశారు. గ్రామస్తులతో పాటు చుట్టు పక్క గ్రామాలకు చెందిన భక్తులు హాజరై అన్న ప్రసాదం స్వీకరించారు.

ఘనంగా ఆంజనేయస్వామి తీర్థం



స్వామి వారికి పూజలు చేస్తున్న భక్తులు

కొత్తవలస: కంటకాపల్లి గ్రామంలో అభయాం జనేయస్వామి తీర్థమహోత్సవం అదివారం ఘనంగా నిర్వహించారు. స్వామి వారిని నిమ్మకాయల దండలు, వివిధ పుష్పాలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. సర్పం చ్ మదినా లక్ష్మి, వైఎస్సార్ సీపీ నాయకులు మదినా అప్పలరమణ, మదినా ప్రకాష్ సహ కారంతో సాయంత్రం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. జబర్దస్త్ కళాకారులు తమ ప్రదర్శనతో ప్రేక్షకులను అలరించారు.

పందెం రాయుళ్లపై కేసు నమోదు

శృంగవరపుకోట: మండల పరిధిలోని గౌరీపురం గ్రామ శివారులో నిర్వహిస్తున్న కోడి పందేల శిబిరంపై పోలీసులు ఆదివారం దాడులు చేశారు. కోడి పందేలు ఆడుతున్న అయిదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకు న్నారు. వారి నుంచి రూ.350 నగదు, మూడు కోడి పుంజులు, 2 బైక్‌లు, 5 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్.కోట ఎస్‌ఐ తెలిపారు.

ఇళ్ల మంజూరు ఎప్పుడు...?

- కూటమి సర్కార్ వచ్చిన తర్వాత ఒక్క ఇల్లూ మంజూరు చేయని వైనం
- ఒక్కరికీ సెంటు స్థలం ఇచ్చిన పాపాన పోలేదు
- వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో జగనన్న కాలనీల పేరిట వెలసిన ఊళ్లు



గత ప్రభుత్వ హయాంలో బొండపల్లి మండలం గొట్లాం గ్రామంలోని జగనన్న కాలనీలో నిర్మించిన ఇళ్లు



గజపతినగరం మండలంలోని పురిటిపెంట జగనన్న కాలనీలో నిర్మించిన ఇళ్లు



గంట్యాడ మండలంలోని సిరిపురంలో గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన ఇల్లు

550 మందిని గుర్తించాం..

మండలంలో ఇంకా ఎవరికీ కొత్త ఇళ్లు మం జూరు చేయలేదు. ప్రధానమంత్రి ఆవాసయో జన (పీఎం ఏవై 2.0)లో భాగంగా చేసిన సర్వే లో ఇళ్ల కోసం సర్వే చేసి 550 మందిని గుర్తిం చాం. వీరికి త్వరలో ఇళ్లు మంజూరయ్యే అవ కాశం ఉంది.

– రాజ్ గోపాల్, గృహనిర్మాణశాఖ ఏఈ

గంట్యాడ: తాము అధికారంలోకి వస్తే పేదలందరికీ ఇళ్ల పథకంలో భాగంగా అడిగిన ప్రతీ ఒక్కరికి ఇల్లు మంజూరు చేస్తామని ఎన్నిక లకు ముందు కూటమి నేతలు ఊరూరా గొప్పలు చెప్పారు. గృహ నిర్మాణానికి పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్ల స్థలం మం జూరు చేస్తాం, ఇప్పటి వరకు మం జూరై పట్టాలు పొందిన వారికి ప్రభు త్వం నుంచి పక్కా ఇళ్ల నిర్మా ణాలు పూర్తి చేస్తాం, ఇంటి నిర్మా ణానికి రూ.4 లక్షల ఆర్థిక సా యం అందిస్తామని కరపత్రాలు పంపిణీ చేశారు. దీంతో కొత్తగా ఇళ్లు నిర్మించు కోవాలనున్న వారు గంపెడు ఆశలు పెట్టు కున్నారు. కానీ కూటమి ప్రభుత్వంలో వారి ఆశలు ఎప్పటికి నెరవేరుతాయో తెలియని పరిస్థితి నెలకొంది. కూటమి అధికారం లోకి వచ్చి తొమ్మిది నెలలు కావస్తున్నా ఇంతవరకు ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయలేదు. ఇళ్ల పట్టాల ఊసే లేదు.

గజపతినగరం నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో జగనన్నలే అవుట్లతో పాటు, సొంత స్థలాల్లో మంజూరైన ఇళ్ల వివరాలు

మండలం	మంజూరైన ఇళ్లు
బొండపల్లి	2,037
దత్తిరాజేరు	1,932
గజపతినగరం	1,198
గంట్యాడ	2,919

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో...

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో సొంత స్థలం లేని పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు పట్టణ, గ్రామీణ ప్రాం తాల్లో ప్రభుత్వమే భూములు కొనుగోలు చేసింది. ప్రభుత్వం సేకరిం చిన భూముల్లో రియల్ ఎస్టేట్ వెంచర్లను తలపించే విధంగా లేఅవుట్లు వేసి ప్లాట్లను సిద్ధం చేసి, ఇళ్ల పట్టాలు అందజేయడంతో పాటు ఇళ్ల నిర్మాణానికి ఆర్థిక సహాయం కూడా అం దించింది. లేఅవుట్లలో రోడ్ల నిర్మాణం, విద్యుద్దీకర ణ, రక్షిత మంచినీటి ట్యాంకులు, కుళాయిల ఏర్పాటు వంటి సదుపాయాలు కల్పించారు. గం ట్యాడ మండలానికి 2,919 ఇళ్లు మంజూరు చేశారు. సొంత స్థలం ఉన్న 1,821 కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేయగా వీటిలో 1,249 నిర్మాణాలు పూర్తయ్యాయి. 572 నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయి. అలాగే స్థలాలు లేని 1,098 కుటుం బాలకు జగన న్న కాలనీలో స్థలాలు ఇచ్చి ఇళ్లు మం జూరు చేయగా 469 నిర్మాణాలు పూర్తయ్యాయి, 629 వివిధ దశల్లో ఉన్నాయి. అప్పటిలో ఇళ్ల నిర్మాణం చేపట్టిన వారికి ప్రభుత్వం బిల్లులు కూడా త్వరితగతిన చెల్లించింది. కానీ నేడు ప్రభుత్వం అస లు ఇళ్లే మంజూరు చేయడం లేదు.

ఎండీఎం నిర్వాహకుల వినతి



ఎమ్మెల్యే లలితకుమారికి వినతిపత్రం అందజేస్తున్న ఎండీఎం నిర్వాహకులు

లక్కవరపుకోట: తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మధ్యాహ్న భోజన పథకం (ఎండీఎం)ని ర్వాహకులు ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారికి ఆదివారం వినతిపత్రం అందజేశారు. ఏఐటీయూసీ జిల్లా కార్య దర్శి డేగల అప్పలరాజు ఆధ్వర్యంలో ఎండీఎం నిర్వాహకులు ఎమ్మెల్యేను మండల కేంద్రంలోని ఆమె నివాసంలో కలిసి సమస్యలను వివరించారు. కనీస వేతనం రూ.10,000 అందించాలని, రాష్ట్ర బడ్జె ట్‌లో మధ్యాహ్న భోజన పథకానికి అధిక మొత్తంలో నిధులు కేటాయించాలని కోరారు.

ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి

న్యాయవాదులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయా లని కోరుతూ శృంగవరపుకోట జూనియర్ సివిల్ కోర్టు బార్ సభ్యులు ఎమ్మెల్యే లలితకుమారికి ఆదివారం వినతిపత్రం అందజేశారు. ఎస్.కోట కోర్టులో సుమారు 50 మంది న్యాయవాదులు ఎం తో కాలంగా ప్రాక్టీస్ చేస్తూ జీవనం సాగిస్తున్నారని, ప్రభుత్వం ఇళ్ల స్థలాలు మంజూరు చేసేలా చూడా లని కోరారు. పబ్లిక్ అకౌంట్స్‌కమిటీ సభ్యురాలిగా ఎన్నికైన ఎమ్మెల్యేకి న్యాయవాదులు శుభాకాంక్షలు తెలిపారు.

నేత్ర,అవయవదానంలో స్ఫూర్తిదాయకం



స్ఫూర్తి ప్రదాత మన్నె పెదసత్యనారాయణ భార్య రజనిని సత్కరిస్తున్న రెడ్‌క్రాస్ వైస్ చైర్మన్ జగన్‌మోహన్‌రావు

- రెడ్‌క్రాస్ రాష్ట్ర వైస్ చైర్మన్ జగన్‌మోహనరావు

చీపురుపల్లి: నేత్ర, అవయవదానం చేసేందుకు ఊరంతా ముందుకొచ్చి అంగీకారం తెలపడం ఎం తో స్ఫూర్తిదాయకమని రెడ్‌క్రాస్ రాష్ట్ర వైస్ చైర్మన్ జగన్‌మోహన్‌రావు అన్నారు. పెదనడిపల్లి గ్రామస్తు లంతా అంతా నేత్ర, అవయవదానానికి అంగీకారం తెలుపుతూ దాదాపు పదిహేనేళ్ల క్రితమే మాన వీయత స్వచ్ఛం ద సంస్థకు పత్రాలు అందజేశారు. గ్రామస్తులు నేత్ర, అవయవదానం చేసేందుకు ముందుకు వచ్చేందుకు కారణమైన అప్పటి సర్పం చ్ మన్నె పెదసత్యనారాయణ భార్య రజనిని రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఆదివారం సత్కరించారు. రెడ్‌క్రా స్ వైస్ చైర్మన్ జగన్‌మోహన్‌రావు మాట్లాడుతూ పదిహేనేళ్లలో గ్రామస్తు లు 32 మంది నేత్రదానం చేశారని, వారి నుంచి సేకరించిన కార్నియా ద్వారా 60 మంది వరకు చూపు వచ్చిందన్నారు. మాన వీయత స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు బి.వి.గోవిం దరాజులు, సర్పంచ్ ఎస్.పోలరాజు, ఎంపీటీసీ ఆర్.ఆదినారాయణ, రెడ్‌క్రాస్ టెక్నీషియన్ సుజాత, మాజీ సర్పంచ్ మన్నె ప్రకాష్, బి.ఆర్.అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు బి.కిశోర్, మన్నె అలివేలు మంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన వాలీబాల్ టోర్నమెంట్



విజేత జట్టుకు ట్రోఫీ, నగదు బహుమతి అందజేస్తున్న ఎస్‌ఐ జయంతి

దత్తిరాజేరు: పెదమానాపురం గ్రామంలో రెండు రోజుల పాటు నిర్వహించిన ఫ్రెండ్స్ రాష్ట్రస్థాయి మెగా వాలీబాల్ టోర్నమెంట్ ఆదివారం ముగిసిం ది. గ్రామ యువకులు గంట మహేష్, మార్పిన శ్రీను, అమరా అఖిల్, గంట రవి, ఆదినారాయణ, ఇమంది రాంబాబు జ్ఞాపకార్థం వారి స్నేహితులు స్థానిక ఉన్నత పాఠశాల వేదికగా నిర్వహించిన ఈ పోటీల్లో విశాఖపట్నం జిల్లా మరిపాలెం జట్టు విజే తగా నిలిచింది.విజయనగరం జట్టు ద్వితీయ స్థానం, ఏటి కొప్పాక జట్టు తతీయ స్థానం, బలిజిపేట జట్టు నాలుగో స్థానంలో నిలిచాయి. నాలుగు జట్లకు ఎస్‌ఐ జయంతి చేతు ల మీదుగా నగదు బహుమతులతో పాటు జ్ఞాపికలు అందజే శారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

గ్రూప్- 2 మెయిన్స్ పరీక్షలకు ఏర్పాట్లు

బొండపల్లి: ఈనెల 23వ తేదీన గ్రూప్–2 మెయిన్స్ పరీక్షల నిర్వహణకు మండలంలోని గొట్లాం గాయిత్రీ జూనియర్ కళాశాలలో ఏర్పాట్లు చేస్తున్నామని తహసీల్దార్ డోలా రాజే శ్వరరావు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. 480 మంది అభ్యర్థులు పరీక్షలు రాసేందుకు 20 గదులను కేటాయించినట్లు పేర్కొన్నారు. 23వ తేదీన ఉదయం 9:30 గంట ల నుంచి మధ్యా హ్నం 12:30 గం టల వరకు, అలాగే మధ్యా హ్నం 2గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రెండు పూటలా పరీక్షలు ఉంటాయని స్పష్టం చేశారు.అభ్యర్థులు అరగంట ముందు గానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవా లని సూచిం చారు. పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ అమ లులో ఉంటుందని తెలిపారు.

ఎన్నికల ప్రచారం



ప్రచారం చేస్తున్న యూటీఎఫ్ నాయకులు

వేపాడ: ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీడీఎఫ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కె.విజయగౌరికి మద్దతుగా మండలంలో యూటీఎఫ్ నాయకులు ఆదివారం ప్రచారం నిర్వహించారు. వేపాడ, వల్లం పూడి, ఆకుల సీతంపేట, అరిగిపాలెం, బొద్దాం గ్రామాల్లో ఉపాధ్యాయుల ఇళ్లకు వెళ్లి విజయగౌరికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థిం చారు.సీఐటీయూ నాయకుడు చల్లా జగన్, యూటీఎఫ్ నాయకులు జగదీశ్వరరావు, ఆర్.రామసత్యం పాల్గొన్నారు.

19 మద్యం సీసాలు స్వాధీనం

గజపతినగరం రూరల్: మండలంలోని రెండు గ్రామాల్లో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను ఆదివారం అదుపులోకి తీసు కుని కేసులు నమోదు చేశామని ఎక్సైజ్ సీఐ జె.జనార్దనరావు తెలిపారు. మదుపాడ గ్రామా నికి చెందిన చుక్క అప్పయ్యమ్మ నుంచి 9 , లిం గాలవలసకు చెందిన సారికి అప్పలనాయుడు నుంచి 10 మద్యం సీసాలను స్వాధీనం చేసుకు న్నట్లు తెలిపారు. గ్రామాల్లో బెల్టు షాపులు నిర్వ హించినా, మద్యం విక్రయాలకు వేలంపాటలు నిర్వహించినా చర్యలు తప్పవని హెచ్చరిం చారు. దాడుల్లో ఎస్‌ఐ ఎన్.కొండలరావు,హెచ్ సీలు బాషా, లోకాభిరామ్ పాల్గొన్నారు.

• వీడని పొగమంచు



పొగమంచులో కనిపించని గజపతినగరం ప్రభుత్వ జూనియర్ కళాశాల

గజపతినగరం: మండలంలో మంచు ప్రభావం ఇంకా వీడడం లేదు. గత కొద్దిరోజులుగా దట్టం గా పొగమంచు కురుస్తునే ఉంది. ఆదివారం ఉదయం వేకువ జాము నుంచి9 గంటల వరకు మంచు కురుస్తునే ఉంది. మండల కేంద్రంలోని మెంటాడ జంక్షన్ రోడ్డు,జాతీయ రహదారితో పాటు గ్రామీణ ప్రాంతాల రహదారుల్లో రాకపో కలు సాగించిన వాహన చోదకులు అవస్థలు పడ్డారు. పగలే లైట్లు వేసుకుంటూ ప్రయాణం సాగించాల్సి వచ్చింది.



పురిటి పెంట న్యూకాలనీలో కురుస్తున్న మంచు

హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలి



మాట్లాడుతున్న అమరావతి జేఏసీ ప్రధాన కార్యదర్శి భానుమూర్తి



కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ క్యాలెండర్‌ను విడుదల చేస్తున్న మహేంద్రబాబు, తదితరులు

చీపురుపల్లి: కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ విధానంలో పని చేస్తున్న ఉద్యోగులకు హెచ్‌ఆర్ పాలసీ అమ లు చేయాలని అమరావతి జేఏసీ జిల్లా ప్రధా న కార్యదర్శి పి.భానుమూర్తి, విజయనగరం జిల్లా కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియే షన్ జిల్లా అధ్యక్షుడు జి.మహేంద్రబాబు డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో పట్టణంలో ఆదివారం చీపురుపల్లి డివిజన్ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా భానుమూర్తి మాట్లాడుతూ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు హెచ్ ఆర్ పాలసీతో పాటు వార్షిక ఇంక్రిమెంట్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఔట్ సోర్సింగ్ ఉద్యో గులకు భద్రతగా ఉన్న ఆప్కాస్ కార్పొరేషన్‌ను తొలగిస్తున్నట్లు పత్రిక ల్లో కథనాలు వస్తుండడం తో ఉద్యోగుల్లో ఆందోళన మొదలైందని, ఒకవేళ ఆప్కాస్‌ను తొలగిస్తే అంతకంటే మెరుగైన వ్యవ స్థను ఏర్పాటు చే యాలన్నారు. అలా కాకుండా థర్డ్‌పార్టీకి కట్టబెడితే తమ భవిష్యత్ అంధకారమే నని అన్నారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఎంప్లాయి స్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.శ్రీను, ప్రతినిధులు ఎల్.శ్రీనివాస్, ఎం.లక్ష్మణ, ఆర్.సూర్యనారాయ ణ, కనకరాజు, రామకృష్ణ, తదితరులు పాల్గొ న్నారు.

అపరాల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

బొండపల్లి: జిల్లాలోని ప్రతీ నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వం అపరాల కొనుగోలు కేంద్రాలను ఏర్పా టు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రాకోటి రాములు డిమాండ్ చేశారు. మం డల కేంద్రంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఖరీఫ్ వరి సాగు చేసిన పొలాల్లో రైతు లు పెసర, మినప పంటలు వేశారని, పంట ప్రారం భదశలో జిల్లా వ్యాప్తంగా కురిసిన వర్షాలకు తీవ్ర నష్టం వాటిల్లిందని చెప్పారు. అరకొర దిగుబడులతో చేతికందిన అపరాలను కూడా రైతులు దళారులకు తక్కువ ధరకు విక్రయించుకోవాల్సి వస్తోందని ఆవే దన వ్యక్తం చేశారు. రైతులు నష్టపోకుండా ఉండేం దుకు ప్రభుత్వమే మద్దతు ధర చెల్లించి అపరాలను కొనుగోలు చేయాలన్నారు. జిల్లా మంత్రి, ఎమ్మెల్యే లు స్పందించి కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్య లు తీసుకోవాలని కోరారు.

ఉత్సాహంగా ఎడ్ల పరుగు పోటీలు



పోటీలను తిలకిస్తున్న ప్రజలు

వేపాడ: నల్లబిల్లి గ్రామంలో మల్లికార్జునస్వా మి తీర్థం సందర్భంగా ఆదివారం సాయంత్రం నిర్వహించిన ఎడ్ల పరుగు ప్రదర్శన పోటీలు ఉత్సా హంగా సాగాయి. విజయనగరం, అన కాపల్లి జిల్లాలకు చెందిన ఎడ్లు ఈ పోటీల్లో పాల్గొన్నాయి. మొదటి నాలుగు స్థానాల్లో నిలిచిన ఎడ్లకు సంబంధించిన య జమాను లకు గ్రామపెద్దలు, ఉత్సవ కమిటీ సభ్యులు నగదు బహుమతులు అందజేశారు. తీర్థం నేపథ్యంలో ఉదయం నుంచి గ్రామస్తులు మల్లికార్జునస్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

- సర్వజన ఆస్పత్రి రక్తనిధి కేంద్రం వైద్యుడు గోపాలరెడ్డి



సాధన యువజన సంఘ అధ్యక్షుడు దుర్గాప్రసాద్‌కు ప్రశంసాపత్రం అందజేస్తున్న డాక్టర్ గోపాలరెడ్డి

విజయనగరం ఫోర్ట్: రక్తదానం ప్రాణదానంతో సమానమని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి రక్తనిధి కేం ద్రం వైద్యుడు గోపాలరెడ్డి అన్నారు. జరజాపుపేట సాధన యువజన సంఘం ఏర్పాటు చేసి 17 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో ఆదివారం స్థానిక ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో రక్తదాన శిబిరం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న సాటి మనిషి ప్రాణాలు కాపాడే అవకాశం మనుషులకే ఉందన్నారు. వేసవిలో రక్తం కొరత ఉంటుంది కాబట్టి ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ ఏడాదికి నాలుగు సార్లు రక్తదానం చేయవ చ్చన్నారు. సాధన యువజన సంఘ అధ్యక్షుడు పోలుబోతు దుర్గాప్రసాద్ 65వ సారి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్‌ను సత్కరిం చారు. కార్యక్రమంలో బి. రామకృష్ణారావు, బ్లడ్ బ్యాంక్ కౌన్సిలర్ అప్పలనాయుడు, కనకల బ్రహ్మేష్, అవనాపు అప్పలరాజు, బండారు సం దీప్, గర్భాపు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి



మొక్కలు నాటుతున్న వాసవీ క్లబ్ సభ్యులు

విజయనగరం రూరల్: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ జిల్లా గవర్నర్ అమర్ నాథ్ అన్నారు. క్లబ్ ఆధ్వర్యంలో చేపడుతున్న పర్యావరణ హిత సేవా కార్యక్రమంలో భాగంగా మండలంలోని రామనారాయణంలో ఆదివారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా రూ. 60 వేల విలువైన మామిడి, కమలాలు, ఖర్జూర మొక్కలు నాటించారు. విశ్వ పరివార్ సభ్యులు పేర్ల రమాదేవి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం లో క్లబ్ సభ్యులు దుర్గ, కార్యదర్శి ఉషామాధురి, కోశాధికారి సాయినిర్మల, పర్యవేక్షణాధికారి డీవీఎస్ రామారావు, తదితరులు పాల్గొన్నారు.

నేత్ర వైద్య శిబిరం

శృంగవరపుకోట: బొడ్డవర గ్రామంలో విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ సహ కారంతో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నేత్రవైద్య శిబిరం నిర్వ హించారు. శంకర్ ఫౌండేషన్ కంటి ఆస్పత్రి సిబ్బంది 112 మందికి నేత్ర పరీక్ష లు చేసి, శస్త్ర చికిత్సలు అవసరమైన వారిని గుర్తించారు. శస్త్రచికిత్సలకు ఎం పికైన వారికి ఉచితంగా ఆపరేషన్లు చేయించేందుకు విశాఖపట్నంలోని శంకర్ ఫౌండేషన్ కంటి ఆస్పత్రికి పంపించామని వాసవీ సంఘం అధ్యక్షుడు పి.సత్య నారాయణ,మహిళా విభాగం అధ్యక్షురాలు పూసర్ల కోటిరత్నం తెలిపారు.

రవిబాబుకు అంతిమ వీడ్కోలు

విజయనగరం టౌన్: సూఫీ ఆధ్యాత్మిక చక్రవర్తి అతావుల్లా షరీఫ్‌షా తాజ్ ఖాదరీ బాబా ప్రియశిష్యుడు, సామాజిక సేవకుడు లింగం రవిబాబు పార్థివ దేహానికి ఆదివారం అంత్యక్రియలు నిర్వహించారు. మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు, మాజీ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, సీఐలు శ్రీనివాసరావు, నరసిం హమూర్తి, తదితరులు రవిబాబు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పిం చారు. సూఫీ సద్గురువు అతావుల్లా బాబా కుమారులు చీమలపాడు దర్గా పీఠాధిపతి ఖాజా మొహియుద్దీన్ బాబా, విజయనగరం దర్గా నిర్వాహకులు డాక్టర్ ఖలీల్‌బాబు, వాస్తు శిల్పి జాఫర్ సిద్దిక్ బాబు, తదితరులు సూఫీ సంప్ర దాయం ప్రకారం గులాబీ గజమాలలు వేసి, ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. అనం తరం పాడెను మోసి ఆయన పట్ల తమకున్న ఆప్యాయతను చాటుకున్నారు.